

ఎదులాబాద్‌లో వర్షంలో తడుస్తున్న విద్యార్థులు



డంప్ యార్డును పరిశీలిస్తున్న పొల్యూషన్ బోర్డు అధికారులు

చెత్తపై చెత్త..

» దుర్వాసనతో ప్రజల ఇబ్బందులు

జవహర్‌నగర్, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): డంపింగ్ యార్డులో ఇప్పటికే క్యాపింగ్ చేసిన చెత్తపై మళ్లీ చెత్తను వేయడం వల్లే తీవ్ర దుర్వాసన వ్యాపిస్తోందని, దీంతో పరిసర ప్రాంత ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు పేర్కొన్నారు. దుర్వాసనపై ప్రజల ఫిర్యాదుల నేపథ్యంలో పీసీబీ అధికారుల బృందం రాకేశ్ ఆధ్వర్యంలో బుధవారం జవహర్‌నగర్ డంపింగ్ యార్డును సందర్శించింది. ఈ సందర్భంగా అధికారులు చెత్త శాస్త్రీయ నిర్వహణ లేకుండా రోజురోజుకు కుప్పలుగా పేరుకుపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకుని చెత్తను సమయానుసారం క్యాపింగ్ చేయాలన్నారు. డంపింగ్‌యార్డు పరిసర ప్రాంతాలను పరిశీలించిన అనంతరం నివేదిక సిద్ధం చేసి ఉన్నతాధికారులకు సమర్పించనున్నట్లు తెలిపారు. రాంకీ యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకునే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నట్లు చెప్పారు.



మాట్లాడుతున్న ఎక్సైజ్ సూపరింటెండెంట్ విజయభాస్కర్

కేవలం ఆరు దరఖాస్తులే

» 18వ తేదీ వరకు దరఖాస్తుకు అవకాశం

వికారాబాద్, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని 59 మద్యం దుకాణాలకు గాను ఇప్పటి(బుధవారం) వరకు కేవలం 6 దరఖాస్తులు మాత్రమే వచ్చినట్లు ఎక్సైజ్ సూపరింటెండెంట్ విజయభాస్కర్ తెలిపారు. బుధవారం ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ గతంలోని నిబంధనలే ఉన్నాయని కేవలం దరఖాస్తు ధరను మాత్రం పెంచడం జరిగిందన్నారు. దరఖాస్తు చేసుకునే వారు 18వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. లైసెన్స్‌లకు 23న డ్రా తీయడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని వ్యాపారులు ఆసక్తి ఉన్న వారు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

జిల్లాలోని ప్రాదేశిక స్థానాల వివరాలు
మండలాలు: 20
జెడ్పీటీసీలు: 20
ఎంపీటీసీలు: 227
ఓటర్లు: 6,98,472
పురుషులు: 3,43,668
మహిళలు: 3,54,788
ఇతరులు: 16

జిల్లాలో ప్రాదేశిక ఎన్నికల సమరానికి రంగం సిద్ధమైంది. బీసీ రిజర్వేషన్ల అంశంపై హైకోర్టు స్టే ఇవ్వలేదు. ఫలితంగా యథావిధిగా జిల్లాలో తొలి విడత జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు రిటర్నింగ్ అధికారులు నేడు(గురువారం) నోటిఫికేషన్ విడుదలకు ఏర్పాట్లు చేశారు. ఆ వెంటనే అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరించేందుకు అవసరమైన ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు. జిల్లాలో రెండు విడతల్లో ఎన్నికలు జరగనుండగా తొలి విడతలో 11, రెండో విడతలో 9 మండలాల్లో పోలింగ్ జరగనుంది.



విడతల వారీగా వివరాలు		తొలివిడత	రెండో విడత
	మండలాలు	11	09
	జెడ్పీటీసీ స్థానాలు	11	09
	ఎంపీటీసీ స్థానాలు	115	112

13న రెండో విడత ఎన్నికలు ప్రారంభం

జిల్లాలో రెండు విడతల్లో పోలింగ్

23న తొలి విడత.. 27న రెండో విడత

నవంబరు 11న జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఓట్ల లెక్కింపు



ప్రాదేశిక సమరం

నేడే తొలి విడత ఎన్నికల నోటిఫికేషన్

వికారాబాద్, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి) : తొలి విడతలో కొడంగల్, బొంరాస్‌పేట, దౌల్తాబాద్, దుద్యాల్, బంట్వారం, వికారాబాద్, ధారూరు, మోమిన్‌పేట్, మర్పల్లి, నవాబ్‌పేట్, కోట్‌పల్లి మండలాల పరిధిలో 11 జెడ్పీటీసీ స్థానాలు, 115 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. 9 నుంచి 11వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించనున్నారు. ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు రిటర్నింగ్ అధికారులు నామినేషన్లు స్వీకరిస్తారు. 12న నామినేషన్ల పరిశీలన, సాయంత్రం 5 గంటల తర్వాత చెల్లుబాటైన నామినేషన్ల ప్రకటన, 13న అభ్యంతరాలపై దరఖాస్తు చేసుకునేందుకు గడువు, 14న అప్పీళ్ల పరిష్కారం

మిగతా 8వ పేజీలో...

తీర్పు తరువాతే పోటీపై నిర్ణయం?

పరిషత్ ఎన్నికలకు నేడు నామినేషన్ల పక్రియ ప్రారంభం కానున్నప్పటికీ ఆశావహులు ఇంకా పూర్తిస్థాయిలో సన్నద్ధం కాలేదు. బీసీ రిజర్వేషన్లపై న్యాయస్థానంలో ఇంకా తుది తీర్పురాకపోవడంతో సర్వత్రా దీనిపై ఆసక్తి నెలకొంది. ఒక వేళ కోర్టు తీర్పు ప్రభుత్వానికి వ్యతిరేకంగా వస్తే ఎన్నికలపై ప్రభావం పడే అవకాశం ఉండడంతో ఆశావహులు డైలమాలో ఉన్నారు. ముందు నుంచే అనవసరమైన ఖర్చుపెట్టుకోవడం కంటే న్యాయస్థాన తీర్పు తరువాత రణరంగంలో దిగుదామని భావిస్తున్నట్లు తెలుస్తోంది. అందుకే కోర్టు తీర్పు వరకు వేచి చూస్తామని ఎక్కువ మంది ఆశావహులు అభిప్రాయపడుతున్నారు. దీంతో తొలి రోజు నామినేషన్లు అంతంత మాత్రంగానే దాఖలయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

నామినేషన్ల వివరాలు	తొలి విడత	రెండో విడత
నామినేషన్ల స్వీకరణ	9 - 11 వరకు	13 - 15 వరకు
పరిశీలన	12వ తేదీ	16వ తేదీ
ఉపసంహరణకు గడువు	15వ తేదీ	19వ తేదీ
పోలింగ్	23వ తేదీ	27వ తేదీ



తాండూరు మండల పరిషత్‌లో ఎన్నికల సామగ్రిని పరిశీలిస్తున్న అధికారులు

దంచికొట్టిన వాన

ఘట్‌కేసర్/చౌదాపూర్/ఘట్‌కేసర్ రూరల్, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): ఘట్‌కేసర్, పోచారం మున్సిపాలిటీల్లో బుధవారం సాయంత్రం వర్షం దంచికొట్టింది. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని అవుశాపూర్, అంకుశాపూర్, మర్రిపల్లిగూడ, మాధారం, ఎదులాబాద్, ఘనాపూర్, పోచారం మున్సిపాలిటీలోని ప్రతాప్‌సింగారం, కొర్రెముల, వెంకటాపూర్, కాచివానిసింగారం తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. దీంతో రోడ్లకు ఇరువైపు వరద చేరింది. ఎదులాబాద్‌లో వర్షంలోనే విద్యార్థులు తడుచుకుంటూ ఇళ్లకు చేరుకున్నారు. అలాగే చౌదాపూర్ మండల కేంద్రంలో బుధవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. కొత్తపల్లి గ్రామంలో భారీ వర్షం కురవడంతో రోడ్లన్నీ జలమయం అయ్యాయి.



ఖర్గేతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, పక్కన వీహెచ్

ఏఐసీసీ చీఫ్ ఖర్గేను కలిసిన రామ్మోహన్‌రెడ్డి

పరిగి, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గేను బెంగళూరులో బుధవారం పరిగి ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు రామ్మోహన్‌రెడ్డి కలిశారు. ఇటీవల అనారోగ్యంతో చికిత్స చేయించుకున్న ఖర్గే బెంగళూరులో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ మేరకు ఆయన్ని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావుతో కలిసి యోగక్షేమాలను తెలుసుకున్నారు. ఖర్గే త్వరగా కోలుకోని, తిరిగి ప్రజా జీవితంలో క్రియాశీలకంగా పాల్గొనాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. అలాగే తెలంగాణలో ప్రస్తుతం కొనసాగుతున్న స్థానిక సంస్థల ఎన్నికలు, రిజర్వేషన్‌లపై చర్చించినట్లు రామ్మోహన్‌రెడ్డి తెలిపారు.

రేపు జోనల్ స్థాయి ఖోఖో పోటీలు

ఘట్‌కేసర్, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): ఘట్‌కేసర్ జోనల్ స్థాయి ఖోఖో క్రీడా పోటీలు రేపు(శుక్రవారం) నిర్వహిస్తున్నట్లు జోనల్ కార్యదర్శి శ్రీరాములు బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అండర్ 14, అండర్ 17 విభాగాల్లో బాలబాలికలకు వేర్వేరుగా పోటీలు నిర్వహించి మండల జట్లను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు స్కూల్ బోనోఫైడ్, ఆధార్ జిరాక్స్‌లతో ఉదయం 9 గంటలకు అవుషాపూర్‌లోని సెయింట్ పాల్స్ హైస్కూల్‌లో రిపోర్టు చేయాలని సూచించారు. మరింత సమాచారం కోసం పీఈటీ మల్లేశ్‌ను 3930068408 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

ఎన్నికలకు సర్వం సిద్ధం

» నామినేషన్ల ప్రక్రియకు ఏర్పాట్లు పూర్తి

» జిల్లా ఎన్నికల అధికారి ప్రతీక్ జైన్



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి ప్రతీక్ జైన్

వికారాబాద్, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం చేశామని జిల్లా ఎన్నికల అధికారి ప్రతీక్ జైన్ తెలిపారు. మొదటి విడత ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్ల ప్రక్రియపై బుధవారం రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని హైదరాబాద్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ నుంచి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో తొలి విడతలో 11 జెడ్పీటీసీలు, 115 ఎంపీటీసీల ఎన్నికల నిర్వహణకు గురువారం నోటిఫికేషన్ జారీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. రిటర్నింగ్ అధికారులు, ఏఆర్వోలకు శిక్షణా తరగతులు కూడా నిర్వహించామని చెప్పారు. ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ బృందాలను నియమించామని, ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా ప్రాదేశిక ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన ప్రక్రియ కొనసాగిస్తున్నామని ఆయన వివరించారు.

పకడ్బందీగా వ్యవహరించాలి

నామినేషన్ల ప్రక్రియలో ఎలాంటి తప్పిదాలు చోటు చేసుకోకుండా పకడ్బందీగా వ్యవహరించాలని జిల్లా ఎన్నికల అధికారి ప్రతీక్‌జైన్ ఎంపీడీవోలను ఆదేశించారు. తొలి విడత ఎన్నికల నోటిఫికేషన్ గురువారం జారీ చేయనున్న నేపథ్యంలో ఆయన ఎంపీడీవోలతో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా నామినేషన్ల ప్రక్రియ చేపట్టాలని స్పష్టం చేశారు. సమస్యలు, సంశయాలు ఎదురైతే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. మండలాల్లో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభించేందుకు చేసిన ఏర్పాట్ల గురించి ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ నారాయణరెడ్డి, తాండూరు సబ్ కలెక్టర్ ఉమాశంకర్‌ప్రసాద్, అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, జడ్పీ సీఈవో సుధీర్, ఆర్డీవో వాసుచంద్ర, డీపీవో జయసుధ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీఐని వినియోగించుకోవాలి



సదస్సులో మాట్లాడుతున్న కలెక్టర్ మను చౌదరి

కీసర, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): సమాచారం హక్కు చట్టం(ఆర్టీఐ)పై ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ మను చౌదరి సూచించారు. సమాచార హక్కు చట్టం అమల్లోకి వచ్చి 20 ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా బుధవారం కలెక్టరేట్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచార చట్టాన్ని ప్రజలకు పూర్తి స్థాయిలో తెలిసే విధంగా అవగాహన కల్పించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. చట్టాన్ని ఏవిధంగా సద్వినియోగించుకోవాలో కూడా తెలియజేయాలన్నారు. ఆర్టీఐ దరఖాస్తులను స్వీకరించిన నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని, తిరస్కరిస్తే దానికి కారణాలు తెలియజేయాలని అధికారులకు సూచించారు. జవాబుదారీతనం, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించేందుకు ఈ చట్టం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. చట్టంపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వ కార్యాలయాల్లో అప్పిలేట్ సమాచారం ఇచ్చే అధికారిని నియమించాలని సూచించారు. అనంతరం జిల్లా కో-ఆపరేటివ్ అధికారి వెంకట్‌రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చట్టంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాధికా గుప్తా, విజయేందర్‌రెడ్డి, డీఆర్వో హరిప్రియ, ఏఓ రామ్మోహన్, లతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వృథాగా తాగునీరు!

రోడ్డు మరమ్మతు పనుల్లో పగిలిన పైప్‌లైన్

ఘట్‌కేసర్‌లో రోడ్ల వెంట పారుతున్న నీరు

కలుషితమవుతున్నా పట్టించుకోని అధికారులు

ఆందోళనలో స్థానిక ప్రజలు



ఘట్‌కేసర్‌లో పైప్‌లైన్ పగిలి వృథాగా పోతున్న తాగునీరు

ఘట్‌కేసర్, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): ప్రజల దాహార్తిని తీర్చేందుకు కోట్ల రూపాయలు వెచ్చించి వందల కిలోమీటర్ల నుంచి తరలిస్తున్న తాగునీరు రోజుల తరబడి వృథాగా పోతున్నా పట్టించుకునేవారే కరువయ్యారు. నగరానికి కూతవేటు దూరంలోని ఘట్‌కేసర్ యంనంపేట్ చౌరస్తా నుంచి మాధవరెడ్డి రైల్వే ఫ్లైఓవర్ వరకు వంద అడుగుల రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. ఈ పనులు రెండడుగులు ముందుకు నాలుగడుగులు వెనక్కు అన్న చందంగా నడుస్తున్నాయి. రోడ్డు విస్తరణ పనుల్లో పలుచోట్ల మిషన్ భగీరథ తాగునీటి పైప్‌లైన్లు దెబ్బతిన్నాయి. దీంతో పలుచోట్ల తాగునీరు వృథాగా పోతోంది. అసలే వర్షాకాలం కావడంతో పైనుండి నీటి సరఫరా జరిగినప్పుడు నీరు బయటకు రావడం సరఫరా ఆగిపోయిన తర్వాత బయటి నీటిని పగిలిన చోటు నుంచి లోపలికి వెళ్లడంతో తాగునీరు కలుషితం అవుతున్నదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

రోడ్లవెంట బురదగుంటలు

మిషన్ భగీరథ అధికారులు పగిలిన పైప్‌లైన్లకు ఎప్పటికప్పుడు మరమ్మత్తులు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారనే విమర్శలు వినిపిస్తున్నాయి. మున్సిపల్

మిగతా 8వ పేజీలో...

తాగునీరు కలుషితమవుతోంది



ఘట్‌కేసర్‌లో రోడ్డు మరమ్మతు పనుల్లో తాగునీటి పైప్ లైన్ పాడై తాగునీరు వృథాగా పోతోంది. దీంతో నీరు కలుషితమయ్యే ప్రమాదం పొంచి ఉంది. రోజుల తరబడి తాగునీరు వృథాగా పోతున్నా అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదు. అసలే వర్షాకాలం కావడం తాగునీటిలో వరద నీరు కలవడం వలన ప్రజలు అనారోగ్యాల పాలయ్యే ప్రమాదముంది. ఇప్పటికైనా అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలి.

-కందకట్ల రామకృష్ణారెడ్డి, ఘట్‌కేసర్



విద్యార్థుల భవిష్యత్ కోసం కృషి

» గురుకులాల జిల్లా కోఆర్డినేటర్ శాలిని

కొడంగల్, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం గురుకులాలు దోహదపడుతున్నాయని గురుకులాల జిల్లా కో ఆర్డినేటర్(డీసీవో) శాలిని అన్నారు. కొడంగల్ శివారులోని దౌల్తాబాద్ గురుకుల పాఠశాలలో విద్యార్థులు ఆలస్యంగా రావడంతో గేటు ఎదుట నిలిపారని బుధవారం పత్రికల్లో కథనాలు ప్రచురితం కావడంతో ఆమె పాఠశాలను సందర్శించి ఆరా తీశారు. దసరా సెలవులపై వెళ్లిన ఆలస్యంగా రావడంతో చదువులో వెనకబడతారనే ఉద్దేశంతోనే కాసేపు పాఠశాల లోకి అనుమతించలేదని తెలిపారు. పాఠశాలలో సిబ్బంది అందరూ సమిష్టిగా విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారని ఆమె తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం, విద్యాభివృద్ధితో ముందుకు తీసుకెళ్తున్నట్లు తెలిపారు.

చెరువులు, నాలాలను కాపాడుతాం

హైడ్రా కమిషనర్ రంగనాథ్

దేవరయంజాల్ పరిధిలో

క్షేత్ర స్థాయి పరిశీలన

7



సమాచార హక్కు చట్టంపై అవగాహన అవసరం

» అదనపు కలెక్టర్ లింగ్యానాయక్



సమావేశంలో మాట్లాడుతున్న లింగ్యానాయక్

వికారాబాద్, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): సమాచార హక్కు చట్టం(ఆర్టీఐ-2005) గురించి అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ సూచించారు. అక్టోబర్ 5 నుంచి 12వ తేదీ వరకు గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో జరిగే వారోత్సవాల్లో భాగంగా బుధవారం కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి అధికారులకు ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ప్రభుత్వ కార్యాలయంలో పౌర సమాచార అధికారి, సహాయ పౌర సమాచార అధికారి, అప్పిలేట్ అధికారులు చట్టంలోని అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. డీఆర్వో మంగీలాల్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చట్టంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆర్డీఓ వాసుచంద్ర, డిప్యూటీ కలెక్టర్లు(ట్రైనీ) చంద్రకిరణ్, పూజ, ఇతర జిల్లా స్థాయి అధికారులు మరియు వారి సిబ్బంది పాల్గొన్నారు.

సీఎంఆర్‌ను నిల్వ చేసుకోవాలి

సీఎంఆర్ బియ్యాన్ని సమయానికి నిల్వ చేసుకోవాలని అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ సూచించారు. బుధవారం కలెకరేట్‌లో ఆయన రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వానాకాలం సీజన్‌కు సంబంధించి మిల్లింగ్ సామర్థ్యాన్ని బట్టి 10 శాతానికి సమానంగా బ్యాంకు గ్యారెంటీ కార్పొరేషన్‌తో ఒప్పందం చేసుకోవాలని సూచించారు.

సోషల్ మీడియాను నమ్మి మోసపోవద్దు

నవాబుపేట, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): ప్రజలు సోషల్ మీడియా, ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ చూసి ఇన్వెస్ట్ చేసి మోసపోవద్దని మోమిన్‌పేట్ సీఐ వెంకట్ అన్నారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ.. ఇటీవల నవాబుపేట్‌కు చెందిన ఇద్దరు ఆన్‌లైన్ ద్వారా రూ.6లక్షలు పెట్టుబడి పెట్టారని, మరో వ్యక్తి గేమింగ్ అప్లికేషన్‌లో ఇన్వెస్ట్ చేసి మోసపోయాడన్నారు. ఈ కేసుల్లో 1930 నంబర్ ద్వారా సైబర్ క్రైమ్ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.





బిల్లులు ఇవ్వాలని కాంట్రాక్టర్ల ఆందోళన



సన్వార్స్ రైల్‌టెక్ కంపెనీ వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న సబ్ కాంట్రాక్టర్లు

యాలాల్, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): మహబూబ్‌నగర్-చించోలి జాతీయ రహదారి పనుల బిల్లులు నాలుగు నెలలుగా చెల్లించకపోవడంతో సబ్ కాంట్రాక్టర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం యాలాల్ మండలం లక్ష్మీనారాయణపూర్ చౌరస్తా సమీపంలోని సన్వార్స్ రైల్‌టెక్ కంపెనీ కార్యాలయానికి తాళం వేసి ఆందోళన చేశారు. సబ్ కాంట్రాక్టర్లు మాట్లాడుతూ.. తాము కొడంగల్ నుంచి లక్ష్మీనారాయణపూర్ వరకు రోడ్డు పనులు పూర్తి చేశాం. తమకు రూ.2.49కోట్ల బిల్లులు రావాల్సి ఉందన్నారు. బిల్లుల కోసం అడిగితే ఎవరూ స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముంబైకి చెందిన ఎస్ఎంసీ ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్‌కు ఈ ఎన్‌హెచ్167 ప్రాజెక్ట్ పనులు దక్కగా.. వారు సన్వార్స్ రైల్‌టెక్ కంపెనీకి అప్పగించారని తెలిపారు. ఆ సంస్థ నుంచి ఓం శివసాయి శ్రీనివాస్ కన్‌స్ట్రక్షన్స్, కేవీఆర్ ఇన్‌ఫ్రా, వీహెచ్ కన్‌స్ట్రక్షన్స్, ఏఎస్ ఎంటర్‌ప్రైజెస్, సురేష్‌నాయక్, శ్రీకాంత్, కేజీఆర్ ఇన్‌ఫ్రా వంటి సంస్థలు సబ్ కాంట్రాక్ట్ తీసుకొని పనులు చేశామని తెలిపారు. బిల్లులు చెల్లించడం లేదని ఆఫీసు సిబ్బందిని బయటకు పంపి తాళం వేశామన్నారు. కార్యక్రమంలో హరిప్రసాద్, శ్రీనివాస్‌రెడ్డి, రామారావు, సురేష్‌వరప్రసాద్ తదితర సబ్‌కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

బడి ఆవరణలో పాముల కలకలం



పాఠశాల ఆవరణలో చంపిన పాములు

యాలాల్, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): మండలంలోని అక్కంపల్లి ప్రాథమిక పాఠశాల ఆవరణలో పాములు కలకలం సృష్టించాయి. దీంతో విద్యార్థులు భయాందోళనకు గురయ్యారు. బుధవారం ఉదయం పాఠశాలకు వచ్చిన విద్యార్థులకు రెండు పాములు కన్పించాయి. విద్యార్థులు గ్రామస్తులకు తెలపడంతో వారొచ్చి పాములను చంపేశారు. మరికొద్ది సేపటికి మరో రెండు పాములు రాగా వాటిని సైతం చంపేశారు. సంవత్సరం క్రితం కూల్చిన పాఠశాల శిథిలాల కింద పాములు మరుగు చేశాయని గ్రామస్తులు చెబుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి పాఠశాల పక్కన ఉన్న రాళ్లను తొలగించాలని కోరారు.

విరబూసిన బ్రహ్మ కమలాలు



ఘట్‌కేసర్,అక్టోబరు8(ఆంధ్రజ్యోతి): ఘట్‌కేసర్ పరిధి ఎన్ఎఫ్‌సీనగర్ బీ-1లో ఆలపాటి మల్లికార్జున్‌రావు నివాసంలో బ్రహ్మ కమలాలు విరబూశాయి. మల్లికార్జున్‌రావు ఇంటి ఆవరణలో వివిధ రకాల పూల మొక్కలను పెంచుతున్నాడు. మంగళవారం రాత్రి ఆయన ఇంటి ఆవరణలోని బ్రహ్మ కమలం మొక్కకు ఏకంగా ఏడు పుష్పాలు పూసి కనువిందు చేశాయి.





సాగారం తండాలో టీచర్‌ను నియమించాలి



డీఈవో రేణుకాదేవికి వినతిపత్రం ఇస్తున్న గ్రామస్తులు

దుద్యాల, అక్టోబరు8(ఆంధ్రజ్యోతి): మండలంలోని సాగారం తండా పాఠశాలలో 50మందికిపైగా విద్యార్థులకు ఒకే ఉపాధ్యాయుడు ఉన్నారని, మరో టీచర్‌ను నియమించాలని గ్రామస్తులు కోరారు. ఈ మేరకు బుధవారం డీఈవో రేణుకాదేవికి వినతిపత్రం అందించారు. స్పందించిన డీఈవో ఉపాధ్యాయుడిని సర్దుబాటు చేయాలని ఎంఈవో విజయరామారావుకు సూచించారు.కార్యక్రమంలో నరేశ్‌రాథోడ్, కురవ ఆంజనేయులు, గోపాల్, లాలూనాయక్, కిషన్‌నాయక్, కురువ అంజనేయులు, కరుణాకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ వర్కర్ల సమస్యలు తీర్చాలి

కొడంగల్, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): హాస్టల్ వర్కర్లకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బుస్స చంద్రయ్య అన్నారు. బుధవారం కొడంగల్‌లో సీఐటీయూ ఆధ్వర్యంలో హాస్టల్ వర్కర్ల యూనియన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రయ్య మాట్లాడుతూ.. హాస్టళ్ల పనివారికి రెండు, మూడు నెలల వేతనాలు పెండింగ్‌లో ఉండటంతో కుటుంబ పోషణ భారంగా మారిందన్నారు. అరకొర వేతనాలతో పనిచేస్తున్న వర్కర్లకు కనీస వేతనాలు, ఉద్యోగభద్రత సమస్యలను పరిష్కరించాలని అన్నారు.

పెండింగ్ వేతనాలను చెల్లించాలి



జిల్లా నోడల్ అధికారికి వినతిపత్రం ఇస్తున్న అధ్యాపకులు

దౌల్తాబాద్, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అతిథి అధ్యాపకులుగా విధులు నిర్వహిస్తున్న వారికి పెండింగ్ వేతనాలను చెల్లించాలని కోరుతూ జిల్లా నోడల్ అధికారి శంకర్‌నాయక్‌కు బుధవారం అధ్యాపకులు వినతిపత్రం అందజేశారు. తొమ్మిది నెలల వేతనాలను చెల్లించే వరకూ విధులకు హాజరు కాలేమని పేర్కొన్నారు. గత విద్యా సంవత్సరానికి సంబంధించి నాలుగు నెలల వేతనాలు ఇప్పటి వరకు రాలేదని, ఈ విద్యా సంవత్సరం ప్రారంభమై ఐదు నెలలు గడుస్తున్నా వేతనాలు ఇవ్వడం లేదని వారు వాపోయారు. ఇప్పటికైనా పెండింగ్ వేతనాలను వెంటనే అందజేయాలని కోరారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి



మాట్లాడుతున్న ఎంపీడీవో విజయలక్ష్మి

మోమిన్‌పేట్, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని ఎంపీడీవో విజయలక్ష్మి అన్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ఆర్వో, ఏఆర్వో, జీపీవోలు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఎంపీటీసీ, జెడ్పీటీసీ అభ్యర్థుల నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఆర్వో, ఏఆర్వోలు 12ఎంపీటీసీలకు, ఒక జెడ్పీటీసీ స్థానానికి అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించాలన్నారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా దరఖాస్తులను పరిశీలించి స్వీకరించాలన్నారు. సమావేశంలో ఎంఈవో మల్లేశం, ఎంపీవో యాదగిరి, ఆర్వో, ఏఆర్వోలు, జీపీవోలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఎన్నికల సామగ్రి పరిశీలన

తాండూరు రూరల్, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సామగ్రి మండల పరిషత్ కార్యాలయానికి చేరింది. దీనిని బుధవారం ఎంపీడీవో విశ్వప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు పరిశీలించారు. ఎన్నికల నిర్వహణ కోసం నామినేషన్ల పత్రాలు, డిపాజిట్ రసీదులు, కవర్లు, ఎన్నికల కరదీపిక తదితర వస్తువుల సరఫరా, గణన, భద్రత వంటి అంశాలను తనిఖీ చేసినట్లు ఎంపీడీవో తెలిపారు. సామగ్రి పూర్తిస్థాయిలో ఉందని, మిగతా ఏర్పాట్ల కోసం మండల పరిషత్ కార్యాలయంలో ఒక గదిలో భద్రపరిచామన్నారు.

నానో యూరియాతో పంటకు మేలు

కొడంగల్ రూరల్, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): భారీ వర్షాలతో నీరు పట్టిన పత్తి పంట కోలుకునేందుకు పంటపై నానో యూరియా పిచికారీ చేయాలని మండల వ్యవసాయ అధికారి తులసి అన్నారు. బుధవారం రుద్రారానికి చెందిన రైతు కిష్టప్ప పత్తి చేనుకు నానో యూరియా పిచికారీ చేయించారు. ఈ సందర్భంగా నానో యూరియా ప్రయోజనాలను వివరించారు. ఏఈఓలు శ్రీపతిరెడ్డి, పావని, రైతులు ఉన్నారు.



పత్తి పంటపై నానో యూరియా పిచికారి చేయిస్తున్న ఏవో తులసి

'డబుల్' ఇళ్లలో సమస్యలు పరిష్కరిస్తా



డబుల్ బెడ్ రూం ఇళ్ల లబ్ధిదారులతో ఎమ్మెల్సీ రహమత్ బేగ్

శంకర్‌పల్లి, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): శంకర్‌పల్లి మునిసిపాలిటీలో డబుల్ బెడ్ రూం ఇళ్లను బుధవారం ఎంఎల్‌సీ రహమత్‌బేగ్ పరిశీలించారు. లబ్ధిదారులతో ముచ్చటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషిచేస్తానని అన్నారు. బస్సు సౌకర్యం కల్పించేందుకు ఆర్టీసీ అధికారులతో మాట్లాడుతానన్నారు. డబుల్‌బెడ్ రూం ఇళ్ల వద్ద ఉన్న షటర్లకు అధికారులు వెంటనే టెండర్‌లు వేయాలని అన్నారు. ఆయనతో ఖురేసి, ఇబ్రహీం, షరీఫ్, అంజుమ్, సమీన, షాహిద్ అలీ ఉన్నారు.

స్థానిక ఎన్నికల్లో కారు స్పీడ్‌ను అడ్డుకోలేరు



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

దోమ, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో కారు స్పీడ్‌ను ఎవరూ అడ్డుకోలేరని పరిగి మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి అన్నారు. బుధవారం దోమలోని ఎస్‌జీ గార్డెన్‌లో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలపై కాంగ్రెస్‌ను ఎండగట్టాలని కార్యకర్తలకు సూచించారు. మహేశ్‌రెడ్డి సోదరుడు అనిల్‌రెడ్డి మాట్లాడుతూ.. తమ చిన్నాన్న కొప్పుల నాగిరెడ్డిని రాజకీయ కక్షతోనే జైలుకు పంపించారని ఆరోపించారు. మాజీ జెడ్పీటీసీ నాగిరెడ్డి మాట్లాడుతూ.. ఎలాంటి తప్పు చేయని తనను అక్రమ మైనింగ్ పేరుతో జైలుకు పంపారన్నారు. సర్పంచ్‌ల సంఘం మండల మాజీ అధ్యక్షుడు రాజిరెడ్డి మాట్లాడుతూ.. రానున్న స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ లక్ష్మయ్య, మాజీ వైస్ ఎంపీపీ మల్లేశం, పార్టీ మండలాధ్యక్షుడు గోపాల్‌గౌడ్, రాజగోపాలచారి, మధుసూదన్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, ఖాజాపాషా, రాములు పాల్గొన్నారు.

పుస్తక పఠనం ఉత్తమ అలవాటు



మాట్లాడుతున్న వైస్ చాన్స్‌లర్ అర్చన

ఘట్‌కేసర్ రూరల్, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): వెంకటాపూర్‌లోని అనురాగ్ యూనివర్సిటీలో బుధవారం ఎంబీఏ-బీఏ విద్యార్థులకు ఓరియేంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమా నికి యూనివర్సిటీ వైస్‌చాన్స్‌లర్ అర్చన మంత్రి ముఖ్య అతిథిగా వచ్చి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం మాట్లాడుతూ.. మెటా ఏఐ, జనరేటివ్ ఏఐ వాడకంతో విద్యార్థులు పుస్తక పఠనం అలవాటును మర్చిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పుస్తక పఠనం ఉత్తమ అలవాటన్నారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను చేరాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డీన్ బాలాజీ, డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ మహిపతి శ్రీనివాస్‌రావు, హెచ్‌వోడీలు సురేష్, మన్సూర్ పాషా, సుప్రియ, మాధవి, విద్యార్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలో పథకాలు మాయం



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్

వికారాబాద్, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కేసీఆర్ కిట్, బతుకమ్మ చీరలు వంటి మహిళా సంక్షేమ పథకాలు మాయమయ్యాయని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ విమర్శించారు. బుధవారం పార్టీ కార్యాలయంలో మహిళా నాయకుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో మహిళలకు ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్లతో గౌరవం లభించిందని గుర్తుచేశారు. ప్రస్తుతం గర్భిణులకు కిట్ లేకపోవడం, బతుకమ్మ చీరల పంపిణీ నిలిచిపోవడం, మిషన్ భగీరథ పథకం సరిగా నడవక మహిళలు ఇబ్బంది పడుతున్నారని మండిపడ్డారు. షీ టీమ్స్ పనితీరు తగ్గి, మహిళలపై నేరాలు పెరిగాయని ఆవేదన వ్యక్తంచేశారు. మహిళలకు నెలనెలా ఇస్తామన్న రూ.2,500 సాయం, కల్యాణలక్ష్మి కింద తులం బంగారం, వేతనాల పెంపు వంటి హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ప్రజలు మోసపూరిత కాంగ్రెస్‌కు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మహిపాల్‌రెడ్డి, పడిగళ్ల అశోక్, శివకుమార్, గయాజ్, మల్లేశ్‌యాదవ్, మహిపాల్‌నాయక్, ఉపేందర్‌రెడ్డి, కవితాఉపేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'వరల్డ్ ఆఫ్ ఏవియేషన్' పుస్తకావిష్కరణ



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి రామ్మోహన్‌నాయుడు తదితరులు

శంషాబాద్ రూరల్, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): సీఐఎస్ఎఫ్ డీఐజీ శివకుమార్ మెహంకా రచించిన 'అబొవ్ అండ్ బియాండ్, ఎక్స్‌ప్లోరింగ్ ది అమేజింగ్ వరల్డ్ ఆఫ్ ఏవియేషన్' అనే పుస్తకాన్ని ఢిల్లీలోని ఇండియా ఇంటర్నేషనల్ సెంటర్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో పౌర విమానయాన మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయకుడు ఆవిష్కరించారు. సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీలో అనుభవం ఉన్న సాధకుడు మెహంకా 30ఏళ్లకుపైగా పౌర విమానయాన రంగంలో తన అనుభవాలతో ఈ పుస్తకాన్ని రూపొందించారు. మంత్రి మాట్లాడుతూ.. ఈ పుస్తకం దేశ విమానయాన రంగానికి ఒక ఎన్సైక్లోపీడియా లాంటిదన్నారు. రచయిత మెహంకా మాట్లాడుతూ.. విమానయానం అంటే విమానాలు, ప్రయాణికుల గురించి మాత్రమే కాదని, ప్రజలు, కచ్చితత్వం, పురోగతి గురించి ఈ పుస్తకంలో తెలుసుకోవచ్చన్నారు.

'కాంగ్రెస్‌లో చేరికలు అబద్ధం'

తాండూర్ రూరల్, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి):మండలంలోని చేజంస్పూర్, కోనాపూర్ గ్రామాల నుంచి కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారన్న వార్తలు అబద్ధమని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వీరేందర్‌రెడ్డి బుధవారం తెలిపారు. కాంగ్రెస్‌లో చేరిన ప్రవీణ్‌గౌడ్ రెండేళ్ల క్రితమే పార్టీకి రాజీనామా చేసి ఇప్పుడు కాంగ్రెస్‌లో చేరారని చెప్పారు.



మరుగుదొడ్లను ప్రారంభిస్తున్న డీఈవో సుశీంద్రరావు

స్వచ్ఛంద సంస్థల సహకారం సంతోషకరం

» డీఈవో సుశీంద్రరావు

శంకర్‌పల్లి, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలలకు స్వచ్ఛంద సంస్థలు సహాయ సహకారాలు అందించడం శుభ పరిణామమని డీఈవో సుశీంద్రరావు తెలిపారు. శంకర్‌పల్లి మున్సిపల్‌లోని ఉర్దూ మీడియం ప్రాథమికోన్నత పాఠశాలలో కేఎస్‌పీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన మరుగుదొడ్లను ఆయన బుధవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ భవిష్యత్ తరగతి గదిలో నిర్మితమవుతుందన్నారు. విద్యార్థులు బాగా చదువుకుని జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందనే విషయాన్ని గుర్తించాలన్నారు. ఈ సందర్భంగా కేఎస్‌పీ ఫౌండేషన్ జనరల్ సెక్రటరీ అస్మా నిఖత్‌ను ఆయన అభినందించారు. కార్యక్రమంలో నార్సింగి ఏసీపీ రమణగౌడ్, తహసీల్దార్ సురేందర్, ఎంపీడీవో వెంకయ్యగౌడ్, సీఐలు శ్రీనివాస్‌గౌడ్, వీరబాబు, ఎంఈవో అక్బర్, ప్రధానోపాధ్యాయురాలు నౌసిన్ సుల్తానా, సీపీఎస్ జిల్లా అధ్యక్షుడు తాహేర్ అలి, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ శోభారాణి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉదయశ్రీ, టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు సలీంపాషా తదితరులు ఉన్నారు.

ఉద్యోగ విరమణ సహజం

» జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి

» రిటైర్డ్ ఉపాధ్యాయుడికి సన్మానం



కాశీపతి దంపతులను సన్మానిస్తున్న రాజేశ్‌రెడ్డి, ఎంఈవో

బొంరాస్‌పేట్, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): ఉద్యోగులకు ఉద్యోగ విరమణ అనేది తప్పదని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి అన్నారు. బుధవారం బొంరాస్‌పేట్‌లో నిర్వహించిన మెట్లకుంట పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కాశీపతి వీడ్కోలు కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. రాజేశ్‌రెడ్డి, ఎంఈవో హరిలాల్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయుడిగా కాశీపతి ఎంతోమంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దారని కొనియాడారు. అనంతరం కాశీపతి దంపతులను పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో కొడంగల్ ఎంఈవో రాంరెడ్డి, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు అనిల్‌కుమార్, చంద్రశేఖర్, మల్లయ్య, గోపాల్, రవీందర్‌గౌడ్, ప్యాక్స్ చైర్మన్ జయకృష్ణ, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నర్సిములుగౌడ్, రాంచంద్రారెడ్డి, రమణారెడ్డి, రాధాకృష్ణ, గోపీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డితో రైతులు

రేడియల్ రోడ్డు ఏర్పాటుకు సర్వే

షాబాద్, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): ఓఆర్ఆర్ నుంచి ట్రిపుల్‌ఆర్ వరకు నిర్మించే రేడియల్ రోడ్డు ఏర్పాటుకు సర్వే పనులు ప్రారంభమయ్యాయి. బుధవారం మండలంలోని నాగర్‌కుంట, మాచన్‌పల్లి, భువనగిరిపల్లి పరిధిలో సర్వేను చేశారు. నెల రోజుల క్రితం నాగర్‌కుంట, మల్లారెడ్డిగూడల మధ్యలో చేసిన సర్వే కాకుండా కొత్తగా సర్వే చేస్తూ మార్కింగ్ ఇస్తున్నారు. దీంతో భూములు కోల్పోతున్న రైతులు ఆందోళనకు గురవుతున్నారు. పలుకుబడి ఉన్న వారి భూములు పోకుండా, పేదల భూములే పోయేలా రోడ్డు అలైన్మెంట్ మారుస్తున్నారని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇదే విషయమై ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డిని రైతులు కలిసి తమ సమస్యను విన్నవించారు.



రేడియల్ రోడ్డు నిర్మాణానికి సర్వే చేస్తున్న సిబ్బంది

ప్రొఫెసర్ షేక్ ఇమామ్ వలీకి డాక్టరేట్



డాక్టరేట్ అందుకుంటున్న ప్రొఫెసర్ షేక్ ఇమామ్ వలీ

ఘట్‌కేసర్ రూరల్, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): ఘట్‌కేసర్ మున్సిపాలిటీ ఘనాపూర్‌లోని కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఇంజనీరింగు కళాశాలకు చెందిన ప్రొఫెసర్ షేక్ ఇమామ్‌వలీకి డాక్టరేట్ లభించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అమరావతిలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో డాక్టర్ శ్రీనివాసులు తుపాకుల ఆధ్వర్యంలో డిజైన్ డెవలప్‌మెంట్ అఫ్ స్వాప్ ప్లాస్మన్ పోలరైజేషన్‌పై చేసిన పరిశోధనకు ఇమామ్‌వలీకి డాక్టరేట్ వచ్చింది. బుధవారం కేపీఆర్ఐటీ వైస్‌చైర్మన్ కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి, డైరెక్టర్ ఆఫ్ స్ట్రాటజీ కొమ్మూరి దివ్యశ్రీ, డైరెక్టర్ సుధీర్ ప్రేమ్‌కుమార్, వైస్‌ప్రిన్సిపాల్ శ్రీనాథ్‌కశ్యప్, ఈసీఈ హెచ్‌వోడీ విశ్వశ్రీ, అధ్యాపకులు ఇమామ్‌ను అభినందించారు.

నిబంధనల మేరకే బాణసంచా దుకాణాలు

తాండూరు, అక్టోబరు8(ఆంధ్రజ్యోతి): దీపావళిని పురస్కరించుకొని బాణసంచా దుకాణాలను నిబంధనల మేరకు ఏర్పాటు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ బి.యాదగిరి అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో పటాకుల దుకాణాల ఏర్పాటు చేసే యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జనావాసాల మధ్య బాణసంచా దుకాణాలు ఏర్పాటు చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో మున్సిపల్ మేనేజర్ నరేందర్‌రెడ్డి, ఇన్‌చార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఉమేష్‌కుమార్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ యాదగిరి

నైపుణ్యంతో కూడిన శిక్షణ అందించాలి

» వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్/మర్పల్లి, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): ఏటీసీల్లో సాంకేతిక నైపుణ్యంతో కూడిన శిక్షణను అందించాలని కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. బుధవారం వికారాబాద్ పట్టణ కేంద్రంలోని ఆధునాతన సాంకేతిక కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఏటీసీలోని సౌకర్యాలపై కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా ఏటీసీలో శిక్షణ పొందుతున్న విద్యార్థులతో మాట్లాడి కావాల్సిన వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. శిక్షణ నిమిత్తం వచ్చిన విద్యార్థులను తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు. ఏటీసీలో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఏటీసీలో ఫర్నిచర్ లేని పరిస్థితి గ్రహించిన కలెక్టర్ విద్యార్థులకు సరిపోను కుర్చీలను సమకూరుస్తానని తెలిపారు. కలెక్టర్ వెంట ఏటీసీ ఇన్‌చార్జి ఎస్.ఎం సరూశ్, ఏటీ సిబ్బంది ఉన్నారు.



మర్పల్లిలో విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రతీక్‌జైన్

మర్పల్లి ఏటీసీ సందర్శన

అలాగే మర్పల్లి మండల కేంద్రంలోని ఆధునాతన సాంకేతిక కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏటీసీలలో శిక్షణ పొందిన వారికి మంచి ఉపాధి అవకాశాలు ఉంటాయన్నారు. అనంతరం అక్కడ సౌకర్యాలపై కలెక్టర్ ఆరా తీశారు. నూతన భవనం అయినప్పటికీ వర్షం కురిసినప్పుడు పైకప్పు నుంచి నీరు లీకేజీ అవుతుందని అధ్యాపకులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. సంబంధిత అధికారులతో మాట్లాడి మరమ్మతులు చేపట్టాలని సూచించారు. పక్కనే ఉన్న జూనియర్ కళాశాల విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలని అధ్యాపకులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో తహసీల్దార్ పురుషోత్తం, ఎంపీడీవో జయరాం, ప్రిన్సిపాల్ సుధీర్ పటేల్, ఏటీసీ ఇంచార్జ్ ప్రకాశ్, ఏటీసీ సిబ్బంది పాల్గొన్నారు

లగచర్లకు విద్యా సంస్థలు?

కొడంగల్‌లో ఎడ్యుకేషన్ హబ్ ఉట్టి మాటేనా..?

» మెడికల్ కాలేజీ, ఇంటిగ్రేటెడ్ హాస్టళ్లు తరలిపోతాయని ప్రచారం

» ప్రతిపాదిత ప్రాంతంలోనే పెట్టాలని స్థానికుల డిమాండ్



సమీకృత గురుకులాలకు భూమిపూజ చేస్తున్న నాయకులు, అధికారులు(ఫైల్)

కొడంగల్, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): విద్యా సంస్థల స్థాపనతో కొడంగల్ ఎడ్యుకేషన్ హబ్‌గా మారుతుందని భావించిన ప్రజలకు నిరాశే మిగులుతోందనే ప్రచారం సాగుతోంది. కొడంగల్ పరిసరాల్లో తలపెట్టిన మెడికల్ కళాశాల, సమీకృత గురుకులం లగచర్లకు తరలిస్తున్నారనే వార్తలు విన్పిస్తున్నాయి. తరలింపునకు భవనాల నిర్మాణం చేపడుతున్నారని చెబుతున్నారు. అయితే కొడంగల్ మండలం అప్పాయిపల్లిలో మెడికల్ కాలేజీకి 60 ఎకరాలు సేకరించారు. ఈ మెడికల్ కళాశాలకు అనుబంధ ఆస్పత్రుల కోసం కొడంగల్, తాండూర్ మార్గ మధ్యలో స్థలాన్ని ఎంపిక చేశారు. ఆ జాగకు ప్రహరీ కట్టి రోడ్డు పనులను చేస్తున్నారు. అంతలోనే మెడికల్ కాలేజీని లగచర్లకు తరలిస్తున్నారనే వార్తలొస్తున్నాయి. అలాగే పాత కొడంగల్‌లో తలపెట్టిన సమీకృత గురుకులాలను సైతం లగచర్ల, హకీంపేట్‌లకు తరలిస్తున్నారనే ప్రచారం సాగుతోంది. కోస్గిలోని ఇంజినీరింగ్ కళాశాల తదితర వాటిని ఒకే చోట ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోందని తెలుస్తోంది.

ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చేందుకని...

సీఎం రేవంత్‌రెడ్డి నియోజకవర్గం కొడంగల్‌లో విద్యాసంస్థల ఏర్పాటుతో ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చేందుకు చర్యలు చేపట్టారు. కొడంగల్ ప్రాంతంలో రూ.150కోట్లతో 20ఎకరాల్లో 11 అక్టోబరు 2024న ముఖ్య నాయకులు, అధికారులు భూమిపూజ చేశారు. ఇప్పటికే పనులు చేపట్టగా గురుకులాలను తరలిస్తున్నారనే ప్రచారానికి తెరలేసింది. ఈ నేపథ్యంలో కొడంగల్ ప్రాంతంలోనే విద్యాసంస్థలను ఏర్పాటు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఇక్కడ సేకరించిన భూముల్లోనే విద్యాసంస్థలను ఏర్పాటు చేయాలంటున్నారు. అప్పాయిపల్లిలో మెడికల్, వెటర్నరీ కళాశాలలు, పాత కొడంగల్ వద్ద ఇంటిగ్రేటెడ్ హాస్టళ్ల ఏర్పాటుకు సీఎం రేవంత్‌రెడ్డి, అధికారులు చొరవ తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



అధికారి వెంకట్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు

విద్యా సంస్థలను కొడంగల్‌లోనే ఏర్పాటు చేయాలి

కొడంగల్‌కు మంజూరైన మెడికల్, వెటర్నరీ కళాశాలలు, పాత కొడంగల్ వద్ద ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను వేరే ప్రాంతాలకు తరలించొద్దని ఉపాధ్యాయ సంఘాల నాయకులు కోరారు. బుధవారం కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. వారు మాట్లాడుతూ.. వెనకబడిన కొడంగల్ ప్రాంతానికి మంజూరైన విద్యాసంస్థలను ఇతర ప్రాంతాలకు తరలించడం అన్యాయం అన్నారు. కార్యక్రమంలో సంఘాల నాయకులు అబ్దుల్‌హక్, కృష్ణకుమార్, కరుణాకర్, ఆశప్ప, ఎఫ్.నర్సిములు, నర్సింగ్, నాగప్ప, రమేశ్ పాల్గొన్నారు.

చెరువులు, నాలాలను కాపాడుతాం

» హైడ్రా కమిషనర్ రంగనాథ్

» దేవరయంజాల్ పరిధిలో క్షేత్ర స్థాయి పరిశీలన

శామీర్‌పేట, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): ఆక్రమణలకు గురైన చెరువులు, నాలాల స్థలాలను రక్షించి పునరుద్ధరిస్తామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ భరోసానిచ్చారు. మేడ్చల్ జిల్లా తూంకుంట మున్సిపల్ పరిధిలోని దేవరయంజాల్, మందాయిపల్లి పరిధిలో పలు చెరువుల, నాలాలు, రోడ్డు స్థలాలను పలువురు కబ్జా చేశారని గ్రామస్తులు హైడ్రాకు, కలెక్టరేట్‌లో ఫిర్యాదులు చేశారు. ఈ మేరకు బుధవారం అన్యాక్రాంతానికి గురైన స్థలాలను హైడ్రా కమిషనర్ రంగనాథ్, శామీర్‌పేట తహసీల్దార్ యాదగిరిరెడ్డి, ఇరిగేషన్ ఏఈఈ ప్రశాంత్, తూంకుంట మున్సిపల్ కమిషనర్ జ్యోతి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అలాగే ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నీట మునిగిన ప్రాంతాలను సైతం పరిశీలించారు. ఈ సందర్భంగా అక్రమార్కుల కబ్జా నుంచి ప్రభుత్వ స్థలాలను కాపాడాలని స్థానికులు కమిషనర్‌కు వినతి పత్రాలు అందజేశారు. దీంతో స్పందించిన ఆయన అవసరమైన సర్వేలను జరిపి నివేదిక అందజేయాలని ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ కబ్జాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాగే తూంకుంట-గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీల సరిహద్దు రోడ్లను, స్థలాలను కూడా ఆయన క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ రెండు బల్దియాల సరిహద్దు రోడ్ల విషయంలో కొన్నాళ్లుగా వివాదం నడుస్తోంది. ఈ నేపథ్యంలో ఈ వివాదాలను పరిష్కరించేందుకు మున్సిపల్ అధికారులతో కలసి సరిహద్దు స్థలాలను పరిశీలించారు.



దేవరయాంజాల్ స్థానికులతో మాట్లాడుతున్న రంగనాథ్

ప్రీ ప్రైమరీ స్కూల్‌ను తరలించొద్దు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

» ఎమ్మార్సీ వద్ద నాయకులు, ఎక్లాస్‌ఖాన్‌పేట గ్రామస్తుల ధర్నా

» ఇన్‌చార్జి ఎంఈవోకు వినతిపత్రం అందజేత



ఎమ్మార్సీ వద్ద ధర్నా చేస్తున్న బీజేవైఎం నాయకులు, గ్రామస్తులు

కేశంపేట, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేయనున్న ప్రీ ప్రైమరీ పాఠశాలను ఎక్లాస్‌ఖాన్‌పేట నుంచి సంగెంకు తరలింపును నిలిపివేయాలని బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి రావుల రాకేశ్ ఆధ్వర్యంలో బుధవారం కేశంపేట ఎమ్మార్సీ వద్ద ధర్నా చేపట్టారు. ఈ అంశంపై బుధవారం ఆంధ్రజ్యోతిలో కథనం ప్రచురితం కాగా స్పందించిన నాయకులు ప్రీ ప్రైమరీ స్కూల్‌ను తరలించొద్దని ప్రభుత్వాన్ని, అధికారులను కోరారు. సౌకర్యవంతమైన ఎక్లాస్‌ఖాన్‌పేటలోనే ప్రీ ప్రైమరీ పాఠశాలను ఏర్పాటు చేయాలని ఇన్‌చార్జి ఎంఈవో చంద్రశేఖర్‌కు వినతిపత్రం అందజేశారు. వారిలో బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి శివాజీ, జిల్లా సాంస్కృతిక విభాగ కోకన్వీనర్ కె.నరేందర్‌రెడ్డి, యుగంధర్, శ్రీకాంత్, మణికంఠ, శ్రీధర్, రాము, రమేశ్ ఉన్నారు. కాగా ప్రీ ప్రైమరీ స్కూలును ఎక్లాస్‌ఖాన్‌పేట నుంచి సంగెంకు మార్చుతూ ఉత్తర్వులేవీ రాలేదని ఇన్‌చార్జి ఎంఈవో చంద్రశేఖర్ అన్నారు. సర్వశిక్ష అభియాన్ ప్రాజెక్ట్ స్టేట్ డైరెక్టర్ నవీన్ నికోలస్ నుంచి కలెక్టర్‌కు ఉత్తర్వులొచ్చినట్లు తమ కార్యాలయానికి లెటర్ మాత్రం అందిందన్నారు. అయితే డీఈవో ద్వారా సబార్డినేట్ ఆర్డర్స్ వస్తేనే మార్పు ఉంటుందన్నారు. పాఠశాల మార్పుపై గ్రామస్తులు ఆందోళన చెందొద్దని చెప్పారు. ఇదిలా ఉంటే ఎమ్మెల్యే లెటర్ ఇచ్చిన కారణంగానే ప్రీ ప్రైమరీ స్కూల్‌ను ఎక్లాస్‌ఖాన్‌పేట నుంచి సంగెంకు మార్చుతున్నారని ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనంపై నియోజకవర్గంలో ప్రధానంగా చర్చించుకున్నారు. షాద్‌నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుంచి ఎమ్మెల్యే లెటర్ తీసుకున్న సంగెంకు చెందిన వ్యక్తికి ఫోన్ చేసి లెటర్‌ను ఇలా దుర్వినియోగం చేస్తారా? అని మందలించినట్టు సమాచారం. పార్టీని అడ్డం పెట్టుకొని ఎమ్మెల్యేను బద్నాం చేయాలని చూస్తే ఊరుకునేది లేదని చెప్పినట్టు తెలిసింది.



కాంగ్రెస్ ప్రభుత్వ బాకీ కార్డులను పంపిణీ చేస్తున్న సబితారెడ్డి

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

కందుకూరు, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 22 నెలలు అవుతున్నా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి ఆరోపించారు. బుధవారం మీర్కాన్‌పేటలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జయేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన గడపగడపకు కాంగ్రెస్ బాకీ కార్డుల పంపిణీ కార్యక్రమంలో సబితారెడ్డి పాల్గొన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీల్లో ఒక్కటైనా పూర్తిగా అమలు చేయకపోవడం అన్యాయం అన్నారు. నమ్మించి ఓట్లేయించుకొని ప్రజలను నట్టేట ముంచినట్టు ఉందన్నారు. మీర్కాన్‌పేటలో తలపెట్టిన ఫ్యూచర్ సిటీ పక్కనే గత ప్రభుత్వం మెడికల్ కాలేజీకి 20ఎకరాలను కేటాయించి నిధులు మంజూరు చేసిందని సబిత గుర్తుచేశారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం మెడికల్ కాలేజీని ఎందుకు నిర్మించడం లేదని ప్రశ్నించారు. అలాగే కందుకూరు-యాచారం మండలాలను కలిపే రోడ్డును బీఆర్ఎస్ ప్రభుత్వంలో 75శాతం పూర్తిచేశామని, మిగిలిన పనులు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం రోడ్డును పరిశీలించారు. ఫోర్త్ సిటీ అభివృద్ధికి కీలకమైన ఈ రోడ్డే వేయకుంటే ముందు ఏదీ చేయరనే అనుమానం కలుగుతోదన్నారు. రోడ్డు పనులను వెంటనే చేపట్టాలని అక్కడి నుంచే అధికారులకు ఫోన్ చేశారు. ప్రజాసంక్షేమం, అభివృద్ధిలో నిర్లక్ష్యం చేస్తున్న కాంగ్రెస్ పాలకులకు స్థానిక ఎన్నికల్లో ప్రజలు బుద్ధిచెప్పాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాయకులు సురేందర్‌రెడ్డి, లక్ష్మీనర్సింహారెడ్డి, డి.చంద్రశేఖర్, జ్యోతిచంద్రశేఖర్, కె.రాములు,రాజశేఖర్‌రెడ్డి, మేఘనాథ్‌రెడ్డి, పొట్టి ఆనంద్, లచ్చానాయక్, ఇందిరదేవేందర్, టి.కార్తీక్, బొక్క దీక్షిత్‌రెడ్డి, ప్రకాశ్‌రెడ్డి, పారిజాత, దేవీలాల్ తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాలను వ్యాపారంగా మార్చిన కాంగ్రెస్

» ఆ పార్టీకి బుద్ధి చెప్పే సమయమొచ్చింది

» మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్



బాకీ కార్డులను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ తదితరులు

ఆమనగల్లు, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): మాయ మాటలతో ప్రజలను వంచించి అధికారంలోకొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం దోపిడీ పాలనకు తెరలేపిందని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ అన్నారు. హామీలు, గ్యారంటీలను అమలు చేయకుండా మోసగించిన కాంగ్రెస్‌కు స్థానిక ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఆమనగల్లులోని లక్ష్మీగార్డెన్‌లో బుధవారం బీఆర్ఎస్ మండల, మున్సిపాలిటీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అర్జున్‌రావు, మున్సిపాలిటీ అధ్యక్షుడు పత్యానాయక్‌ల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ ఎన్నికల హామీ బాకీ కార్డులను నాయకులు, కార్యకర్తలతో కలిసి జైపాల్ విడుదల చేసి ప్రజలకు పంచారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ నాయకులు బిల్లుల చెల్లింపుల్లో కమీషన్లు దండుకుంటూ రాజకీయాలను వ్యాపారంగా మార్చారని మండిపడ్డారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇస్తామని 22నెలలైనా అమలు చేయలేదన్నారు. రియల్టర్ల భూములను కాపాడేందుకు ట్రిపుల్‌ఆర్ అలైన్మెంట్‌ను మార్చిన సీఎం రేవంత్‌రెడ్డికి గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. పాలమూరు-రంగారెడ్డి లిఫ్టుకు జైపాల్‌రెడ్డి పేరుపెట్టి ఒక్క రూపాయైనా కేటాయించలేదన్నారు. స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం తథ్యం అని ఉప్పల వెంకటేశ్, అర్జున్‌రావు, పత్యానాయక్ అన్నారు. సమావేశంలో రాష్ట్ర నాయకురాలు ద్యాప విజితారెడ్డి, రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్, జిల్లా, మండల నాయకులు శ్రీనునాయక్, డి.సత్యం, రఘు, ఖలీల్, భీమయ్య, రమేశ్, నిరంజన్‌గౌడ్, శంకర్, శేఖర్, ప్రసాద్, గణేశ్, సాయిలు, పంతూనాయక్, రాజు, మహేశ్, ప్రశాంత్‌నాయక్, హాజిపాషా పాల్గొన్నారు.

హామీలను అమలు చేయాలి

శంషాబాద్ రూరల్, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలుచేయాలని బీఆర్ఎస్ రాజేంద్రనగర్ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి, శంషాబాద్ మాజీ జెడ్పీటీసీ సతీశ్ అన్నారు. బుధవారం కవ్వగూడలో కాంగ్రెస్ బాకీ కార్డులను నాయకులు, కార్యకర్తలతో విడుదల చేశారు. మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌కు స్థానిక ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పడం ఖాయం అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మంచాల మోహన్‌రావు, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్, దీపమల్లేశం, పరమేశ్వరి, నరేందర్, రాజేందర్, పదం రాములు, రమేశ్, బాల్‌రాజ్‌గౌడ్, రాజశేఖర్‌గౌడ్, చరణ్, శేఖర్‌యాదవ్, శ్రీశైలం పాల్గొన్నారు.



కాంగ్రెస్ బాకీ కార్డులను చూపుతున్న బీఆర్ఎస్ నాయకులు

అనుమానాస్పదస్థితిలో వ్యక్తి మృతి

ఘట్‌కేసర్ రూరల్, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): అనుమానాస్పదస్థితిలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన పోచారం ఐటీ కారిడార్ పోలీసు స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ రాజు వర్మ తెలిపిన వివరాల ప్రకారం.. భద్రాద్రి-కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండల కేంద్రానికి చెందిన చింతబోయిన వెంకన్న(48) పోచారం మున్సిపాలిటీలో ఉంటూ ఘట్‌కేసర్‌లోని కావేరి బ్రిక్స్‌లో డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. మహబూబాబాద్ జిల్లా జయిరాకు చెందిన రొడంగి మల్లేష్(35), మందల వివేక్(24) పోచారం మున్సిపల్ కార్యాలయం సమీపంలో నివాసం ఉంటూ కూలి పనులు చేస్తున్నారు. కాగా, వెంకన్న రెండురోజుల క్రితం వివేక్ సెల్‌ఫోన్‌ను ఎత్తుకెళ్లి కుదవపెట్టాడు. ఈ విషయంపై వివేక్, మల్లేష్ బుధవారం వెంకన్నను ఆటోలో ఎక్కించుకొని మద్యం తాగించి సెల్‌ఫోన్ గురించి అడిగి దాడికి పాల్పడ్డారు. తర్వాత వెంకన్న తీవ్ర అస్వస్థకు గురయ్యాడు. ఆటోలో ఆయన ఇంటికి తీసుకెళ్లి వెంకన్నకు శ్వాస రావడం లేదని భార్యకు చెప్పారు. వెంటనే వెంకన్నను ఘట్‌కేసర్‌లోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అప్పటికే వెంకన్న మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. తన భర్తపై దాడిచేసి హత్య చేశారని వెంకన్న భార్య విలపించింది. వెంకన్నది హత్యా, ఏదైనా కారణం చేత మృతిచెందాడా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మల్లేష్, వివేక్‌లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

నేరాల అదుపునకు కృషి



జీవీ.సత్యనారాయణ, ఎస్సై కొడంగల్

ఫటా ఫట్

కొడంగల్ రూరల్, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): 'నేరాలను అదుపులో ఉంచేందుకు ప్రజలకు తరుచూ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. ఎవరైనా నేరాలకు పాల్పడితే తీసుకునే చర్యలపై వివరిస్తున్నాం.' అని కొడంగల్ ఎస్సై జీవీ సత్యనారాయణ అన్నారు. బుధవారం ఆయన 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడారు.

ఆంధ్రజ్యోతి: కొడంగల్ పట్టణంలో ఎన్ని సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు, అవి పనిచేస్తున్నాయా?

ఎస్సై: కొడంగల్‌లో పోలీసు శాఖ ఆధ్వర్యంలో 30 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాం. మొత్తం సీసీ కెమెరాలు పని చేస్తున్నాయి. అలాగే మేజర్ పంచాయతీల్లో దాదాపు 250 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశాం. అన్నీ పనిచేస్తున్నాయి. వీటితో పాటు దుకాణ సముదాయాలు, బ్యాంకులు తదితర ప్రాంతాల్లోనూ సీసీ కెమెరాలు పెద్ద ఎత్తున ఉన్నాయి.

ఆంధ్రజ్యోతి: ఇసుక అక్రమ రవాణా జరుగుతుందా?

ఎస్సై: మండలంలో ఎక్కడా ఇసుక అక్రమ రవాణా జరగడం లేదు.

ఆంధ్రజ్యోతి: డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేస్తున్నారా?

ఎస్సై: ప్రతీ రోజు డ్రంకెన్ డ్రైవ్ టెస్టులు చేస్తున్నాం. నెలకు 70 నుంచి 80 కేసులు నమోదవుతున్నాయి.

ఆంధ్రజ్యోతి: నేరాల అదుపుకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు.

ఎస్సై: కళాజాత బృందాల ద్వారా మూఢనమ్మకాలు, బాల్య వివాహాలు, సైబర్ నేరాలు, గంజా తదితర వాటిపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. నేరాల కట్టడికి చర్యలు తీసుకుంటున్నాం.

పంట వివరాల నమోదు తప్పనిసరి

దుద్యాల, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): రైతులు సాగు చేసిన పంటల వివరాలను ఆన్‌లైన్‌లో తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని ఏడీఏ శంకర్‌రాథోడ్ అన్నారు. బుధవారం దుద్యాల మండలంలోని ఈర్లపల్లి గ్రామంలో రైతుల పంట పొలాలను ఎంఈవో మాణికేశ్వరితో కలిసి పరిశీలించారు. రైతులు పంటల వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద నమోదు చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో రైతులు రామయ్య, రవి నాయక్, రాహుల్, కిషన్ తదితరులు ఉన్నారు.

పోచారంలో వీధి కుక్కలకు టీకాలు



టీకాలు వేస్తున్న బ్లూక్రాస్ సిబ్బంది

ఘట్‌కేసర్, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): పోచారం మున్సిపాలిటీ పరిధిలోని వివిధ కాలనీల్లో వీధి కుక్కలకు టీకాలు వేసినట్లు మున్సిపల్ కమిషనర్ నిత్యానంద్ తెలిపారు. బుధవారం పోచారం మున్సిపల్ కార్యాలయం వద్ద వీధి కుక్కలకు టీకాలు వేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్లూక్రాస్ సంస్థ సహకారంతో వీధి కుక్కలను గుర్తించి వాటికి టీకాలు వేస్తున్నట్లు తెలిపారు. బ్లూక్రాస్ సంస్థ ప్రతినిధులు ప్రవళిక, కుమారి పాల్గొన్నారు.

క్షేత్రస్థాయి పర్యటనతో విజ్ఞానం

కులకచర్ల, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని రాంనగర్, గోప్యనాయక్ తండాల పాఠశాలల్లోని ఉపాధ్యాయులు విద్యార్థులకు బుధవారం ప్రకృతి పాఠాలు బోధించారు. విద్యార్థులను క్షేత్ర పర్యటనకు తీసుకెళ్లారు. ఆటాపాటలతో అలరించి విందు స్వీకరించారు. సెల్‌ఫోన్‌కు దూరంగా ఉండటం, క్షేత్ర పర్యటనలతో పాఠశాల పట్ల విద్యార్థులకు ఆసక్తి పెరుగుతుందని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రజనీ, ఖాలీదాబేగం, స్వప్న, మల్లమ్మ, పాఠశాల చైర్‌పర్సన్ వరలక్ష్మి ఉన్నారు.

కలప అక్రమ రవాణాపై కఠిన చర్యలు



మొక్కలకు సపోర్ట్‌గా కట్టెలు పెడుతున్న అటవీ సిబ్బంది

తాండూరు రూరల్, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): అటవీ రేంజ్ పరిధిలో ఎవరైనా అక్రమంగా కలపను రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అటవీ రేంజ్ అధికారి శ్రీదేవి సరస్వతి అన్నారు. మండల పరిధిలోని గొట్లపల్లి అటవీ క్షేత్రంలో అటవీ సిబ్బంది నాటిన మొక్కలకు సపోర్ట్‌గా కట్టెలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పది ఎకరాల్లో ప్లాంటేషన్ జరుగుతుందని, ఇందులో మర్రి, నేరేడు, మేడి, తెల్లమద్ది, విప్పా వంటి మొక్కలను సంరక్షించడానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. తాండూరు ప్రాంతంలోని జునుగుర్తి, ఉదండాపూర్, ఆడికచర్ల, తట్టేపల్లి, నాగులపల్లి, గొట్లపల్లి ప్రాంతాల్లో కలప అక్రమ రవాణాపై చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.

అనుమతుల కోసం డబ్బుల డిమాండ్

పంచాయతీ కార్యదర్శిపై రాకొండ గ్రామస్తుల ఫిర్యాదు



ఎంపీడీవోకు ఫిర్యాదు చేస్తున్న రాకొండ గ్రామస్తులు

దోమ, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): మండలంలోని రాకొండ గ్రామస్తులు పంచాయతీ కార్యదర్శి రవికుమార్‌పై ఎంపీడీవో గ్యమాకు బుధవారం ఫిర్యాదు చేశారు. ఇంటి అనుమతులకు పంచాయతీ కార్యదర్శి డబ్బులు డిమాండ్ చేస్తున్నారని ఆరోపించారు. మూడు నెలలుగా అనుమతులు ఇవ్వడం లేదన్నారు. ఆన్‌లైన్‌లో రుసుము చెల్లించినా అడినంత ఇవ్వకపోతే రిజెక్ట్ చేస్తున్నారని మండిపడ్డారు. అధికార పార్టీ నాయకులకు అనుకూలంగా పని చేస్తున్నారన్నారు. కల్యాణలక్ష్మి, మ్యారేజ్ సర్టిఫికెట్ల కోసం డబ్బులు డిమాండ్ చేస్తూ నెలల తరబడి తిప్పించుకుంటున్నాడని ఆరోపించారు. ఈ మేరకు పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో మాజీ సర్పంచ్ చాపల వెంకటమ్మ, వెంకటయ్య, సుదర్శన్‌రెడ్డి, కావలి వెంకటయ్య, చాపల శ్రీనివాస్, మచేందర్ రెడ్డి, లగచర్ల నర్సిములు, లక్ష్మీకాంత్‌రెడ్డి, బిచ్చిరెడ్డి, మజ్జిగ రాములు, చాపల నర్సిములు, మజ్జిగ శ్రీనివాస్, పిల్లి వెంకటయ్య, లక్ష్మణ్‌నాయక్, బండి వెంకటయ్య, బండి రాములు, బండి శ్రీనివాస్, బోయిని అంజిలయ్య, మజ్జిగ మొగులయ్య, మాజీద్, లగచర్ల రవి, లగచర్ల సంతోష్, కావలి పవన్‌కుమార్ తదితరులు ఉన్నారు.

అభ్యర్థుల వేటలో కాంగ్రెస్

గ్రామాల వారీగా పార్టీ పరిశీలకులు

తాండూరు, అక్టోబర్ 8(ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల కోసం కాంగ్రెస్ పట్టణ నేతలకు బాధ్యతలు అప్పగించనుంది. ఎంపీటీసీ, సర్పంచ్ అభ్యర్థుల వివరాలను సేకరించడంతోపాటు ఆయా గ్రామాల కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తల అభిప్రాయం సేకరించి పార్టీ మండల అధ్యక్షులు, ముఖ్య నేతల ద్వారా ఎమ్మెల్యేకు నివేదించనున్నారు. పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్లు, పార్టీ బాధ్యులను గ్రామాల వారీగా పార్టీ పరిశీలకులుగా నియమించనున్నారు. జెడ్పీటీసీ అభ్యర్థులకు సంబంధించి ఇప్పటికే మండలానికి మూడు పేర్లను ముఖ్య కార్యకర్తల సమావేశం పెట్టి సేకరించారు. ఈ పేర్లను పార్టీ అధిష్టానానికి పంపించిన విషయం తెలిసిందే. రెండు రోజుల్లో అభ్యర్థులు ఎవరన్నది అధికారికంగా ప్రకటించనున్నారు.

కాంగ్రెస్ బలోపేతానికి పాటుపడతా..



తుంకి రమేశ్

శామీర్‌పేట, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): పార్టీ నాయకులు, కార్యకర్తల సహకారంతో కాంగ్రెస్ బలోపేతానికి బాధ్యతగా పాటుపడుతానని కాంగ్రెస్ అలియాబాద్ మున్సిపల్ అధ్యక్షుడు తుంకి రమేశ్ అన్నారు. మజీద్‌పూర్‌కు చెందిన తుంకి రమేశ్ పార్టీ అలియాబాద్ మున్సిపల్ అధ్యక్షుడిగా ఇటీవల నియామకమయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అధిష్టానానికి, వజ్రేష్‌యాదవ్, హరివర్ధన్‌రెడ్డిలకు బుధవారం ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తానని పేర్కొన్నారు.

కొత్త నర్సరీలను ప్రారంభించాలి

తాండూరు రూరల్, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): కొత్త నర్సరీలను ప్రారంభించాలని ఎంపీడీవో విశ్వప్రసాద్ అన్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో క్షేత్ర సహాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ఏడాది మిగిలిన మొక్కలను కన్వర్షన్ మొక్కలుగా పెంచాలని సూచించారు. ప్రతి నర్సరీలో ప్రాథమిక నారుమడులు పెంచాలన్నారు. వన మహోత్సవంలో నాటిన మొక్కలను రక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ ప్లాంటేషన్ ఇన్‌చార్జి వెంకటేశం, ఈసీ మధు, సీవో కృష్ణ, మహిపాల్ రెడ్డి, టీఏలు, ఈజీఎస్ ఎఫ్ఏలు పాల్గొన్నారు.

వృథాగా తాగునీరు!

(ఐదో పేజీ తరువాయి)



శివారెడ్డిగూడ వద్ద మురుగునీటిలో ఉన్న పైప్‌లైన్

అధికారులు సమస్యలను సంబంధిత అధికారులకు వివరించడంలో అలసత్వం వహించడం వలన తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. మున్సిపాలిటీ పరిధిలోని కొండాపూర్ ప్రధాన రోడ్డులో కొన్ని నెలలుగా మిషన్ భగీరథ తాగునీరు వృథాగా పోతోంది. రోడ్లవెంట తాగునీరు పారుతున్నప్పటికీ మునిసిపల్ అధికారులు, మిషన్ భగీరథ అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టడం లేదు. నీరు వృథాగా పారుతుండటంతో బురదగుంటలుగా మారి పరిసరాలు దుర్గంధ భరితంగా మారాయి. ఈ నీటి గుంటల్లో పశువులు, కుక్కలు దాహార్తిని తీర్చుకుంటుండగా పరిసరాల్లో ఉన్న పందులు మడుగులో దొర్లుతున్నాయని పలువురు ఆందోళన వ్యక్త చేస్తున్నారు. ఇప్పటికైనా ఆయా శాఖల అధికారులు రోడ్డు విస్తరణ పనుల్లో దెబ్బతిన్న పైప్‌లైన్లతోపాటు లీకేజీలున్నా చోట మరమ్మతులు చేపట్టి తాగునీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

మరమ్మతులు చేస్తాం..



ఘట్‌కేసర్‌లో రోడ్డు మరమ్మతు పనుల్లో పాడైన పైప్‌లైన్‌కు మరమ్మతులు చేయించాలని మిషన్ భగీరథ అధికారులకు సూచించాం. ఎక్కడైనా పైప్‌లైన్లు పగిలిన వెంటనే మరమ్మతులు చేపడుతున్నాం. జనాలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నాం. ఎక్కడ సమస్యలున్నా మున్సిపల్ కార్యాలయంలో సమాచారం అందిస్తే వెంటనే చర్యలు తీసుకుంటాం.

- రాజేశ్, మున్సిపల్ కమిషనర్ ఘట్‌కేసర్

సీజేఐపై దాడి హేయమైన చర్య



నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

పరిగి, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): సీజేఐపై ఓ న్యాయవాది దాడి చేయడాన్ని నిరసిస్తూ బుధవారం పరిగిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయా పార్టీలు, సంఘాల ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. న్యాయవ్యవస్థపై దాడి ప్రజాస్వామ్యానికి అవమానకరమని పేర్కొన్నారు. న్యాయవాది రాజేష్‌కిశోర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ సురేందర్, ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి గోవింద్‌నాయక్, ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు ఎరన్‌పల్లి శ్రీనివాస్, సామాజిక కార్యకర్త వెంకటయ్య, సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు వెంకటయ్య, స్వేరోజ్ జిల్లా అధ్యక్షుడు రాజేశ్, రఘువీర్, ఎం.నాగేశ్వర్, ప్రజా సంఘాల, టీఎంటీఎఫ్ నాయకులు వెంకటయ్య, నరేందర్, అంజయ్య, బుగ్గయ్య, వినోద్, లక్నాపూర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

నాగారం రూట్‌లో బస్సు నడపాలి



వినతిపత్రం ఇస్తున్న జంగయ్య

వికారాబాద్, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): నాగారం రూట్‌లో స్సు సౌకర్యం లేక విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారని బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి జంగయ్య అన్నారు. ఈ మేరకు బుధవారం వికారాబాద్ బస్టాండ్ కంట్రోలర్‌కు వినతిపత్రం అందజేసి డిపో మేనేజర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. నాగారం మార్గంలోని గోధుమగూడ, జైదుపల్లి, నాసన్‌పల్లి, తరిగోపుల, మైలారం, నాగారం, గ్రామాల విద్యార్థులు బస్సు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే బస్సు సేవలు పునరుద్ధరించకపోతే మహా ధర్నా చేపడుతామని హెచ్చరించారు.

నిఖిలకు ఎంబీబీఎస్ సీటు



తాండూరు రూరల్, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): తాండూర్ మండలం గుంత బాసుపల్లి గ్రామానికి చెందిన విద్యార్థిని ఏర్పుల నిఖిల జాతీయ స్థాయి నీట్ పరీక్షలో 400 మార్కులు సాధించింది. ప్రభుత్వ కౌన్సెలింగ్‌లో జనగాం ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు పొందింది. మూడు రోజుల క్రితమే ఆమె కళాశాలలో చేరినట్లు తండ్రి ఏర్పుల తులజప్ప తెలిపారు. భవిష్యత్తులో పేదలకు ఉచిత వైద్యం అందిస్తానని నిఖిల తెలిపింది. గ్రామ మాజీ సర్పంచ్ ఏర్పుల జగదీశ్వర్, గ్రామస్తులు విద్యార్థినిని అభినందించారు.

ప్రాదేశిక సమరం

(ఐదో పేజీ తరువాయి)

15న నామినేషన్ల ఉప సంహరణ, మధ్యాహ్నం 3 గంటల తర్వాత పోటీలో ఉన్న అభ్యర్థుల ప్రకటన, 23న ఎన్నికల పోలింగ్ నిర్వహించనున్నారు. తొలి విడతలోనే సీఎం రేవంత్‌రెడ్డి, స్పీకర్ ప్రసాద్‌కుమార్ ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్, వికారాబాద్ నియోజకవర్గాల ప్రాదేశిక ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ చేయనున్నారు.

13 నుంచి రెండో దశ ఎన్నికలు

రెండో విడతలో పరిగి, తాండూరు నియోజకవర్గాల పరిధిలోని 9 మండలాలు బషీరాబాద్, తాండూరు, యాలాల్, పెద్దేముల్,

పరిగి, పూడూరు, కులకచర్ల, చౌడాపూర్, దోమ పరిధిలోని 9 జెడ్పీటీసీ, 112 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ స్థానాలకు సంబంధించి ఈనెల 13 నుంచి 15వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించనున్నారు. ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు రిటర్నింగ్ అధికారులు నామినేషన్లు స్వీకరిస్తారు. 16న నామినేషన్ల పరిశీలన, సాయంత్రం 5 గంటల తర్వాత పోటీకి అర్హత కలిగిన అభ్యర్థుల జాబితా ప్రకటిస్తారు. 17న అభ్యంతరాలను స్వీకరించి 18న పరిష్కరించనున్నారు. ఎన్నికల బరిలో నుంచి తప్పుకునే అభ్యర్థులు తమ నామినేషన్లను 19న మధ్యాహ్నం 3 గంటల వరకు ఉప సంహరించుకోవాల్సి ఉంటుంది. అదేరోజు అభ్యర్థులను ప్రకటిస్తారు. 27న ఎన్నికల పోలింగ్ నిర్వహించనున్నారు.

నామినేషన్ల స్వీకరణకు సర్వం సిద్ధం

జిల్లాలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు నామినేషన్లు స్వీకరించేందుకు అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. ఇప్పటికే అధికారులు ఓటర్ల జాబితా, పోలింగ్ బాక్స్‌లను రెడీ చేసుకున్నారు. పోలింగ్‌కు అవసరమైన సామగ్రిని సమకూర్చుకోవడంలో నిమగ్నమయ్యారు. జిల్లాలో మంచి కండిషన్ కలిగిన 2,867 బ్యాలెట్ బాక్సులు ఉండగా, గుజరాత్ రాష్ట్రం, బారూచ్ జిల్లా నుంచి 1,419 బాక్సులు, మహారాష్ట్రలో ఔరంగాబాద్ నుంచి 1,625 బాక్సులు వచ్చాయి. వాటికి రంగులు వేసి సిద్ధం చేశారు. ఎన్నికలు నిర్వహించేందుకు స్టేజ్-1, స్టేజ్-2 రిటర్నింగ్ అధికారులు, ఏఆర్వోలు, ప్రిసైడింగ్ అధికారులు, ఓపీవోలకు శిక్షణ తరగతులు నిర్వహించారు.

ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం



సురేందర్ వర్మను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

కీసర, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నాగారం మున్సిపాలిటీ పరిధిలోని గోధుమకుంట గ్రామంలోని యూకే బీఎడ్ కళాశాల ఉపాధ్యాయుడికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు వరించింది. ప్రఖ్యాత సంస్థ ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్(ఏఐసీఎఫ్) ఆధ్వర్యంలో ఏటా అందజేసే అవార్డు 2025 బెస్ట్ టీచర్‌గా బయ్యారపు సురేందర్ వర్మకు లభించింది. ఏళ్లుగా ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహించి, ప్రధానోపాధ్యాయుడిగా పదోన్నతి పొందిన ఆయన సేవలకు అవార్డు వచ్చింది. ఈ మేరకు బుధవారం సురేందర్ వర్మను కళాశాలలో అధ్యపకులు అభినందించారు.

పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈవో



విద్యార్థి సామర్థ్యాన్ని పరీక్షిస్తున్న ఎంఈవో వెంకట్

దోమ, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): మండలంలోని బ్రహ్మణపల్లి పాఠశాలను బుధవారం ఎంఈవో వెంకట్ తనిఖీ చేశారు. పాఠశాలల ఎన్‌రోల్‌మెంట్, పాఠ్యపుస్తకాలు, ఎండీఎం, ఎఫ్ఆర్ఎస్, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు అర్థమయ్యే విధంగా ఉపాధ్యాయులు టీఎల్ఎం విధానంలో బోధించాలన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయులు రఘువీర్, రేణుక, సీఆర్‌పీ రెడ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

డిగ్రీ విద్యార్థిని అదృశ్యం



తేజస్విని

ఘట్‌కేసర్ రూరల్, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): డిగ్రీ విద్యార్థిని అదృశ్యమైన ఘటన ఘట్‌కేసర్ పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ బాలస్వామి తెలిపిన వివరాల ప్రకారం.. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని ఎన్ఎఫ్‌సీనగర్‌కు చెందిన సాదు రాజేశ్‌కుమార్ కుతూరు రంగతేజస్విని(19) ఘట్‌కేసర్‌లోని ఓ కళాశాలలో డిగ్రీ సెకండియర్ చదువుతోంది. రోజుమాదిరిగానే బుధవారం కళాశాలకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో ఆమె కుటుంబసభ్యులు తెలిసిన వారు, బంధువుల వద్ద విచారించినా ఫలితం లేకపోవడంతో ఘట్‌కేసర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఘట్‌కేసర్‌లో బీటెక్ విద్యార్థి



గట్టు సాత్విక్‌రెడ్డి

ఘట్‌కేసర్ రూరల్, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): బీటెక్ విద్యార్థి అదృశ్యమైన ఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ బాలస్వామి తెలిపిన వివరాల ప్రకారం.. రంగారెడ్డి జిల్లా హయత్‌నగర్‌కు చెందిన గట్టు మల్లారెడ్డి కుమారుడు గట్టు సాత్వికొరెడ్డి(21) ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని అంకుశాపూర్ వద్ద గల ఏసీఈ ఇంజినీరింగు కళాశాలలో బీటెక్ మూడో సంవత్సరం చదువుతున్నాడు. దసరా సెలవులకు ఇంటికి వెళ్లి ఈ నెల 4న కళాశాల హాస్టల్‌కు వచ్చాడు. రెండు రోజుల తర్వాత 6న హాస్టల్ నుంచి కళాశాలకు వెళ్తున్నానని చెప్పి వెళ్లి తిరిగి రాలేదు. ఫోన్ స్విచాఫ్ రావడంతో హాస్టల్ సిబ్బంది సాత్విక్ కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. స్నేహితులు, బంధువుల వద్ద విచారించినా అచూకీ దొరకకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

బైక్‌ను ఢీకొట్టిన ఆటో.. వ్యక్తి మృతి

ఘట్‌కేసర్ రూరల్, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): ఆటో బైక్‌ను ఢీకొట్టిన ఘటనలో ఓ వ్యక్తి మృతిచెందాడు. ఈ ఘటన ఘట్‌కేసర్ పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ బాలస్వామి తెలిపిన వివరాల ప్రకారం.. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని అంకుశాపూర్ హెచ్‌పీసీఎల్‌లో డ్రైవర్‌గా పనిచేస్తున్న చంద్రకంటి శంకర్(35) బుధవారం మధ్యాహ్నం భోజన సమయంలో బైక్‌పై బొక్కోనిగూడలోని ఇంటికి బయలుదేరాడు. హెచ్‌పీసీఎల్ గేటు దాటి రోడ్డుపైకి రాగానే అటువైపు నుంచి అతివేగంగా వచ్చిన ఆటో ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో శంకర్‌కు తీవ్ర గాయాలుకాగా స్థానికులు ఘట్‌కేసర్‌లోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు శంకర్ అప్పటికే మృతిచెందినట్లు ధృవీకరించారు. ఆటో డ్రైవర్ చంద్రకాంత్ నిర్లక్ష్యంగా, అతివేగంగా నడపడం వల్లే ప్రమాదం జరిగిందని తెలిపారు. శంకర్‌కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

హోటల్‌పై దాడి.. ఇద్దరి బైండోవర్

ఘట్‌కేసర్ రూరల్, అక్టోబరు8(ఆంధ్రజ్యోతి): అవుశాపూర్‌లోని ఓ హోటల్‌పై పలుమార్లు దాడులకు పాల్పడిన ఇద్దరు యువకులను తహసీల్దారు ఎదుట బైండోవర్ చేసినట్లు సీఐ బాలస్వామి తెలిపారు. ఘట్‌కేసర్ పోలీసుస్టేషన్ పరిధిలోని అవుశాపూర్‌కు చెందిన సన్నీ అలియాస్ మణిదీప్‌రెడ్డి(23), టింకు అలియాస్ శ్రీకర్‌రెడ్డి(31) అదే గ్రామంలోని యాదాద్రి టిఫిన్ సెంటర్‌లోని ఫర్నిచర్‌ను ధ్వంసం చేసి సిబ్బందిపై దాడిచేసి కస్టమర్లను సైతం భయభ్రాంతులకు గురిచేశారు. పలుమార్లు దాడిచేయడంతోపాటు ఇటీవల జరిగిన గొడవలో ప్రమేయం ఉన్నందున బుధవారం తహసీల్దారు డీఎస్ రజిని ఎదుట హాజరుపరిచి బైండోవర్ చేశారు. ఇద్దరు నిందితుల నుంచి బాండ్ తీసుకొని వదిలిపెట్టారు.

11 రోజులుగా కరెంట్ కష్టాలు

భారీ వర్షానికి విరిగిన విద్యుత్ స్తంభాలు

ఇబ్బందులు పడుతున్న బొంకూరు గ్రామస్తులు



భారీ వర్షానికి నేలకూలిన విద్యుత్ స్తంభాలు

తాండూర్ రూరల్, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): తాండూర్ మండల పరిధిలోని బొంకూర్ గ్రామంలో 11 రోజులుగా విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత నెల 27న కురిసిన భారీ వర్షానికి గ్రామ శివారులోని మూడు విద్యుత్ స్తంభాలు విరిగిపోయాయి. అప్పటినుంచి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. అలాగే తాగునీటి సరఫరా నిలిచిపోవడంతో పక్కనే ఉన్న రుక్మాపూర్ నుంచి బిందెలతో తాగునీటిని తెచ్చుకోవాల్సిన దుస్థితి నెలకొందని గ్రామస్తులు వాపోయారు. విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో పొలాల్లో బోరు మోటార్లు పనిచేయక పంటలు ఎండుముఖం పట్టాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి వెంటనే విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని కోరుతున్నారు.

రోడ్డు పనులను వెంటనే చేపట్టాలి



మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన చేస్తున్న గిర్మాపూర్ గ్రామస్తులు

మేడ్చల్ టౌన్, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): అసంపూర్తిగా వదిలేసిన మేడ్చల్ హౌజింగ్ బోర్డు కాలనీ రోడ్డు పనులు వెంటనే చేపట్టాలని కోరుతూ మున్సిపల్ పరిధిలోని గిర్మాపూర్ గ్రామస్తులు బుధవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. మేడ్చల్ పట్టణంలోని వివేకానంద చౌరస్తా నుంచి గ్రంథాలయం వరకు అంతర్గత డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణం కోసం మున్సిపల్ అధికారులు రోడ్డును తవ్వి, పూర్తి స్థాయిలో నిర్మాణ పనులు చేపట్టకపోవటంతో రోడ్డు అధ్వానంగా తయారైందన్నారు. దీంతో తమ గ్రామానికి రావాల్సిన బస్సు సర్వీసులను ఆర్టీసీ అధికారులు నిలిపివేశారని ఆరోపించారు. బస్సు రాకపోవడంతో విద్యార్థులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు గ్రామస్తులు మున్సిపల్ అధికారులకు వినతిపత్రం అందజేశారు.

ముమ్మరంగా పోలీసుల వాహన తనిఖీలు



మేడ్చల్ టౌన్, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా బుధవారం మేడ్చల్ పోలీసులు మేడ్చల్ పట్టణంలోని కేఎల్ఆర్ శివాజీ చౌరస్తా వద్ద వాహన తనిఖీలు నిర్వహించారు. డీఐ కిరణ్, ఎస్ఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీసులు శివాజీ చౌరస్తా వద్ద వ్యాపార సముదాయాలు, వాహనాలను తనిఖీ చేశారు. డ్రైవింగ్ లైసెన్స్, వాహనాల రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను పరిశీలించారు.